నిమజ్జన వేడుకలకు ఆహ్వానం



ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

రామంతాపూర్ : ఉప్పల్, ఘట్‌కేసర్, బోడుప్పల్, మేడిపల్లి, చర్లపల్లి చెంగిచర్ల నుంచి శనివారం నిమజ్జనానికి తరలివెళ్లే గణనాథులకు రామంతాపూర్ దూరదర్శన్ కేంద్రం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే స్వాగత వేదికకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ శుక్రవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తిండేరు హనుమంతరావు తదితరులు ఆహ్వాన పత్రికను అందజేశారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు.

పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



పూజల్లో పాల్గొన్న డీసీపీ పద్మజ

బోడుప్పల్: పండగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని మల్కాజిగిరి డీసీపీ పద్మజ అన్నారు. శుక్రవారం ఆమె చెంగిచర్లలో జై భారత్ యూత్ క్లబ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొత్త సుశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్, బోడుప్పల్ కమిషనర్ శైలజ, మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవింద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కొత్త చందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



మల్లాపూర్‌లో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు

మల్లాపూర్: నిత్యావసర వస్తువులపై జీఎస్టీ 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం పట్ల బీజేపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. గురవారం మల్లాపూ ర్ ఎలిఫెంట్ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోదాసు మాధవి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ.. దేశ ప్రజలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ తగ్గించారన్నారు. దేశంలో సామాన్యులు కుడా అభివృద్ధి చెందాలనేది మోదీ లక్ష్యమన్నారు. మోదీతో నే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గూడూరు శైలేష్‌రెడ్డి, కేశవరం యాదగిరిచారి. సీతాల విజయ్‌కుమార్, ముత్యంరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రామయ్య, తునికి గణేష్,శివకుమార్, ఎల్లేష్, మహిళా అధ్యక్షురాలు సబితా, సీనియర్ మహి ళా నాయకురాలు పోకల నిర్మల,శశికళ, తదితరులు పాల్గొన్నారు.

డిఫెన్స్ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



పోలీసుల అదుపులో నిందితుడు

మల్కాజిగిరి: డిఫెన్స్ ఉద్యోగుల నుంచి మద్యం బాటిళ్లు సేకరించి విక్రయిస్తున్న వ్యక్తిని మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.కుషాయిగూడకు చెందిన వి.వీరాస్వాములు గత కొంత కాలంగా డిఫెన్స్ మద్యం విక్రయిస్తున్నాడు. దీనిపై సమాచారం అందడంతో గురువారం రాత్రి మౌలాలి త్రిశూల్ బార్ వద్ద పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి వివిధ బ్రాండ్స్‌కు చెందిన 50 ఫుల్‌బాటిల్స్, సెల్‌ఫోన్, బైక్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసిన రిమాండ్‌కు తరలించారు.

నిమజ్జనానికి సర్వం సిద్ధం

సఫిల్‌గూడ, బండచెరువు వద్ద ఏర్పాట్లు పూర్తి

- భాగ్యనగర్ ఉత్సవసమితి ఆధ్వర్యంలో ఒకే స్వాగత వేదిక
- ట్రాఫిక్ మళ్లింపులు.. పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం



ట్రాఫిక్ డైవర్షన్ మ్యాప్



సఫిల్‌గూడ నిమజ్జనఘాట్



సఫిల్‌గూడ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి: గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకునే సమయం ఆసన్నమైంది. 11 రోజులుగా పూజలందుకున్న గణనాథులు నిమజ్జనానికి తరలివెళ్లనున్నాయి. శనివారం నిమజ్జన వేడుకలు నిర్వహించనున్న నేపథ్యంలో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో సఫిల్‌గూడ నిమజ్జన ఘాట్, బండచెరువు వద్ద ఉన్న కొలనులో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సర్కిల్ డీసీ జకియాసుల్తానా నిమజ్జన కార్యక్రమానికి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. జలమండలి, విద్యుత్, ఇరిగేషన్, పోలీసు విభాగం అధికారులతో సమన్వయం చేస్తూ నిమజ్జనం సాఫీగా జరగడానికి చర్యలు తీసుకుంటున్నారు.

సఫిల్‌గూడ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు...

సఫిల్‌గూడ చెరువు వద్ద విగ్రహాలను నిమజ్జనం చేయడానికి మినీపాండ్ ఏర్పాటు చేశారు. భాగ్యనగర్ ఉత్సవసమితి సభ్యుల కోరిక మేరకు మురుగునీటిలో విగ్రహాల నిమజ్జనం కాకుండా మంచినీటిలో జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఏటా వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో విగ్రహాలకు స్వాగతం పలికేందుకు స్వాగత వేదికలు ఏర్పాటు చేసేవారు. ఈ సంవత్సరం భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఒకే వేదికను పంచుకోనున్నట్లు ఉత్సవ సమితి కన్వీనర్ పంద్రంగి రుత్విక్ తెలిపారు.

మద్యం దుకాణాలు బంద్ ...

శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, బార్అండ్ రెస్టారెంట్స్, కల్లు దుకాణాలు మూసి వేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

భారీ బందోబస్తు ఏర్పాటు ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ...

మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో నిమజ్జనం ప్రశాంతంగా,సజావుగా జరగడానికి పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశామని ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఆర్‌కెనగర్ రైల్వే బ్రిడ్జి క్రింద ఏడు ఫీట్ల లోపు వినాయకులను తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుందన్నారు. మీర్జాలగూడ, మల్కాజిగిరి, యాదవ్‌నగర్, పీవీఎన్ కాలనీ నిమజ్జనానికి తీసుకొని వచ్చే పెద్ద విగ్రహాలను మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్, ఉప్పరిగూడ, జెడ్‌టీసీ క్రాస్ రోడ్స్ మీదుగా బండచెరువు, సఫిల్‌గూడ చెరువు వద్దకు నిమజ్జనానికి తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు.సెక్టార్ల ఎస్ఐలు వారి పరిధిలోని మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయకుల నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తారని, పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి 59 మంది సిబ్బందితో పాటు నలుగురు సిఐలు, ఆరుగురు ఎస్ఐలు, 43 మంది కానిస్టేబుళ్లు బందోబస్తు విధులు నిర్వహిస్తారన్నారు.

ట్రాఫిక్ మళ్లింపులు ...పార్కింగ్ ప్రాంతాలు


- మెట్టుగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్ రోడ్స్ వైపు వచ్చే భారీ వాహనాలు లాలాపేట్ వైపు నుంచి వెళ్లాలి
- ఆనంద్‌బాగ్ క్రాస్ రోడ్స్ నుంచి వినాయకనగర్ వెళ్లే వాహనదారులు జెట్టీసీ, ఈసీఐఎల్, నేరెడ్‌మెట్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.
- ఏఓసీ వచ్చే వాహనదారులు గౌతంనగర్ , అనుటెక్స్, మల్కాజిగిరి మీదుగా వెళ్లాలి.
- వినాయకనగర్ నుంచి సఫిల్‌గూడకు వాహనాలను అనుమతించరు. డీఏవీ స్కూల్ మీదుగా ఈస్ట్ ఆనంద్‌బాగ్ వైపు వెళ్లాలి
- నేరెడ్‌మెట్ క్రాస్‌రోడ్స్ నుంచి వాహనాలు ఆర్‌కెపురం, సైనిక్‌పురి,ఈసీఐఎల్ మీదుగా తార్నాక వైపు వెళ్లాలి.
- ఆనంద్‌బాగ్ క్రాస్ రోడ్ నుంచి సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్ వైపు వినాయక విగ్రహాలు ఉన్న వాహనాలను మాత్రమే అనుమతిస్తారు.
- ఆనంద్‌బాగ్ నుండి ఉత్తంనగర్ ఆర్‌యూబీ వెళ్లే మార్గంలో ఒక వైపు ద్విచక్రవాహనాలు, కార్ల పార్కింగ్‌కు అనుమతిస్తారు.



సఫిల్‌గూడ వద్ద ఏర్పాట్లు చేసిన భారీ క్రేన్‌లు

ప్రతిష్ఠించిన చోటే నిమజ్జనం..

కుషాయిగూడ: గణనాథులను నిమజ్జనం కోసం గంగమ్మ ఒడికి తరలిస్తుండగా కుషాయిగూడ భజన మందిర్ వద్ద ప్రతిష్ఠించిన గణనాథుడిని ప్రతిష్ఠించిన చోటే నిమజ్జనం చేసి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. కుషాయిగూడ భజనమందిర్ వద్ద కుషాయిగూడ వాసులు వినాయకుడిని ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతిసారి సమీప చెరువులో వినాయకుడి నిమజ్జనం చేసేవారు. అయితే ఈ ఏడాది భజన మందిర్ వద్దే కొలను ఏర్పాటు చేసి నిమజ్జనానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకాలు, మహాహారతి నిర్వహించి 25 రకాల పూజా ద్రవ్యాలతో కూడిన నీటితో గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులంతా తరలివచ్చి వినాయకుడి విగ్రహంపై నీళ్లు పోసి నిమజ్జన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. భజనలు, ఆర్కెస్ట్రా సౌండ్స్ నడుమ నిమజ్జన ప్రక్రియను పూర్తి చేశారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాలన్న సంకల్పంతోనే ఈ ఏడాది మట్టి ప్రతిమను ఏర్పాటు చేసి ఇక్కడే నిమజ్జనం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు పాండాల శివకుమార్‌గౌడ్, పనగట్ల చక్రపాణిగౌడ్, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, వెంకులు, అనిల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

అల్వాల్: కానాజీగూడలోని మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. శుక్రవారం ధూమ్ర వర్ణుడి అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.



చైన్ స్నాచింగ్‌కు యత్నం

ఉప్పల్: నడుచుకుంటూ వెళుతున్న వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు చోరీకి యత్నించిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ సూర్యానగర్ కాలనీకి చెందిన పద్మావతి(65) శుక్రవారం మధ్యాహ్నం ఒంటరిగా వెళుతుండగా ఆమెను వెంబడించిన అగంతకుడు ఆమె మెడలో బంగారు గొలుసు లాక్కునేందుకు యత్నించాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో అప్రమత్తమైన స్థానికులు అతడిని పట్టుకునేందుకు యత్నించగా తప్పించుకుని పారి పోయాడు. దీనిపై సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ కెమరాలను పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



సురేఖ, మధుసూదన్‌రెడ్డి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న గంగరాజు



మేడిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో..

మల్లాపూర్: నాచారం సాధన దివ్యాంగుల పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రెడ్డీస్ ఫౌండర్ టిజరర్ మాట్లాడుతూ..సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. అత్యంత పవిత్రమైన వృత్తి ఉపా..ధ్యాయ వృత్తి అని ప్రతి ఒక్కరూ సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాల న్నారు. దివ్యాంగుల పాఠశాలను నడిపిస్తున్న సురేఖా, మధుసూదన్‌రెడ్డిని వారు అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సాధన సంస్థ డైరెక్టర్ సురేఖారెడ్డి, కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ ఉమా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జేజీఆర్‌లో....

బోడుప్పల్: బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగరాజు మాట్లాడుతూ సమాజంలో గౌరవప్రదమైనది ఉపాధ్యాయ వృత్తి అన్నారు. ఏ రంగంలో రాణించినా గురువు వద్దనే నేర్చుకుని పైకి ఎదుగుతారన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఇన్‌చార్జి విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..

మేడిపల్లిలో...

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొటర్ హరిశంకర్ రెడ్డి సర్వేపల్లి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న విద్యావలంటీర్లకు వేతనాలు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..

మౌలాలి: ఓల్డ్ సఫిల్‌గూడలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాపాఠశాల డైరెక్టర్ చంద్రమౌళిని ప్రిన్సిపాల్ విజయభాను, సిబ్బందితో కలిసి సత్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వేషధారణలో అలరించారు. పాఠశాల సిబ్బంది అర్చన, లింగంతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు సత్కారం

కుషాయిగూడ: టీచర్స్ డే సందర్భంగా శుక్రవారం బీజేపీ మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ పార్టీ అధ్యక్షుడు మునుగంటి రాంప్రదీప్ అంగన్‌వాడీ టీచర్స్‌ను ఘనంగా సత్కరించారు. హెచ్‌బీకాలనీ, భక్షిగూడలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద అంగన్‌వాడీ సిబ్బంది ఉమారాణి, రాధికలను సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గోపు రాజేశ్వర్, జంగా బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



భక్షిగూడలో అంగన్‌వాడీ టీచర్లను సత్కరించిన మునుగంటి రాంప్రదీప్



ఉప్పల్ భగాయత్‌లో..



సోనియా గాంధీనగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్..



చర్లపల్లి, బీఎన్‌రెడ్డినగర్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..

వినాయకా..వీడ్కోలిక..

కుషాయిగూడ: నిమజ్జనానికి సమయం దగ్గర పడుతుండటంతో గణనాథులు చివరి పూజలందుకుంటున్నారు. మండపాల వద్ద పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలతో పాటుగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. బీఎన్ రెడ్డినగర్‌లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. కుషాయిగూడ భజనమందిర్ వద్ద నిర్వహించిన నిమజ్జన వేడుకల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని పూజలు చేశారు. సోనియా గాంధీనగర్ ఫేస్–1లో మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో..

వాసవి,వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో..

కుషాయిగూడ: వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్‌బీకాలనీలోని ఎంఎస్ కంటి ఆసుపత్రిలో గురుపుజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన పెద్దలను సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి, చార్టెడ్ వనిత ప్రెసిడెంట్ సముద్రాల లక్ష్మీ, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీనివాస్, ఉమా, త్రివేది మల్లేశం, చంద్రశేఖర్, యంసాని శ్రీనివాస్, రజిత, వెంటకరమణ, సత్యనారాయణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



రామాంజనేయనగర్‌లో...



పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు గడ్డం రవికుమార్, జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి



ఆదర్శ్ నగర్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





కుషాయిగూడ భజన మందిర్ వద్ద..

గణేశ్ లడ్డూ అ'ధర'హో..

రూ.3 లక్షలు పలికిన వినాయకుడి లడ్డు



విశ్వప్రసాద్, ప్రియ దంపతులు



లడ్డును దక్కించుకున్న శ్రీనివాస్, కవిత దంపతులు

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్, శుభోదయ కాలనీ ఫేస్–3 వినాయక మండపం వద్ద వినాయకుడి మొదటి లడ్డు రూ. 3 లక్షలు పలుకగా రెండో లడ్డు రూ.లక్ష పలికింది. మొదటి లడ్డును మణిశ్రీ ఇంజినీరింగ్ అధినేత అమనగంటి శ్రీనివాస్ సతీమణి కవిత రూ.3,00,116 కు వేలం పాటలో దక్కించుకోగా, రెండో లడ్డును వానపల్లి విశ్వప్రసాద్ సతీమణి ప్రియ రూ.1,19,116 దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు తిగుళ్ల రాంచందర్, శ్రీనివాస్‌గౌడ్, బలగం మల్లేశ్, కృష్ణ, బాలరాజు, శ్రీకాంత్, బాను తదితరులు పాల్గొన్నారు.

నిర్మల కమల్ సదన్ అపార్ట్‌మెంట్‌లో



రామంతాపూర్ : నిర్మల కమల్ సదన్ అపార్టుమెంట్‌లో ఘనంగా నిర్వహించిన వినాయకుని పూజ చివరి రోజు శుక్రవారం లడ్డూ వేలం నిర్వహించారు. గుప్తా గార్డెన్‌కు చెందిన రాము రూ.2.15 లక్షలకు లడ్డూ దక్కించుకున్నారు.

ఘనంగా మిలాద్ –ఉన్‌నబీ వేడుకలు



మౌలాలి క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో రక్తదానం చేస్తున్న దృశ్యం



మిలాద్-ఉన్‌నబీ ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

మౌలాలి: మిలాద్–ఉన్‌నబీ సందర్భంగా మౌలాలి డివిజన్‌లోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో జోయాబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మౌలాలి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంశీ ముదిరాజ్ హాజరై రక్తదానం చేశారు. అనంతరం భరత్‌నగర్ చౌరస్తాలో సలీం, జమీల్ ఆజామ్, ముజీబ్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.